మద్నూర్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

లింగంపేట్‌లో .. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

కామారెడ్డిలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బీబీపేట్‌లో నివాళులర్పిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్ తదితరులు

అంబేద్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల యువత ర్యాలీలు నిర్వహించారు. దేశంలో వెనుకబడిన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని వక్తలు కొనియాడారు.
-నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 14

బిచ్కుందలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

దేశాయిపేట్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న సీఐ కృష్ణ, గ్రామస్తులు

కామారెడ్డిలో టీఎన్జీవోస్ నాయకులు

రామారెడ్డిలో..

ఎల్లారెడ్డిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు

భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

డోంగ్లీ గ్రామంలో..

నస్రుల్లాబాద్ మండలకేంద్రంలో..

హన్మాజీపేట్ గ్రామంలో..

పెద్ద కొడప్‌గల్‌లో..

గాంధారిలో..

గాంధారి మండలం గండివేట్‌లో..

ఎల్లారెడ్డిలో బజరంగ్‌దళ్ నాయకులు

ఎల్లారెడ్డి తహసీల్ కార్యాలయంలో..

ఎస్సీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు

బీఆర్ఎస్ సమావేశానికి తరలిరావాలి

గాంధారిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గాంధారి, ఏప్రిల్ 14: గాంధారిలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీటీసీ శంకర్‌నాయక్, ఎంపీపీ రాధాబలరాం తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సమావేశానికి మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ జహీరాబాద్ లోక్‌సభ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు. విలేకరుల సమావేశంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ముస్తాఫా, ఏఎంసీ మాజీ చైర్మన్ పెద్దబూరి సత్యం, నాయకులు రెడ్డిరాజు, నాగ్లూర్ మల్లేశ్, జింగురు సురేశ్ తదితరులు ఉన్నారు.

నేడు బాన్సువాడలో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం..

బాన్సువాడ/ బిచ్కుంద, ఏప్రిల్ 14: బాన్సువాడలోని మీనా గార్డెన్‌లో సోమవారం మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ లోక్‌సభ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు హాజరుకావాలని కోరారు. బిచ్కుందలోని మున్నూరుకాపు సంఘంలో నేడు సాయంత్రం నాలుగు గంటలకు బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఉంటుందని పార్టీ మండలాధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయి ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, REKULAPALLY CHINNA GANGADHAR S/o. Rekulapally Gangaram R/o.H.No.8-100/3, Dharpally, Nizamabad T.S., Change my new name as REKULAPALLY GANGADHAR S/o. Rekulapally Gangaram
NTZ-324773

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అపూర్వ సమ్మేళనం

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 14: మహ్మద్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. పాఠశాలలో 1989-90లో ఎస్సెస్సీ చదివిన వారందరూ ఏండ్ల అనంతరం ఒకే ప్రదేశానికి చేరుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సరదాగా గడిపారు. ఆటలు ఆడి, పాటలు పాడుతూ సందడి చేశారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ప్రభాకర్, అంజయ్య, రాజాగౌడ్, సాయిలు, మధు, ఎస్పా సాయిలు, రవీగౌడ్, దుర్గాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనానికి హాజరైన 1989-90 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

అగ్ని ప్రమాదాల్లో అమరులైన సిబ్బందికి నివాళులర్పిస్తున్న కామారెడ్డి, ఎల్లారెడ్డి ఫైర్ ఆఫీసర్లు

కామారెడ్డి/ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 14 : అగ్ని మాపక వారోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఫైర్ స్టేషన్ అధికారి సయ్యద్ మమమూద్ అలీ సిబ్బందితో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20వ తేదీ వరకు వారోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అగ్ని ప్రమాదం జరిగితే 101 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్, హోంగార్డులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో గతంలో అగ్ని ప్రమాదాల్లో అమరులైన సిబ్బందికి సంతాప సూచకంగా రెండు మినిషాలు మౌనం పాటించారు. వారం రోజులపాటు ఉత్సవాలను నిర్వహించి అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఎల్లారెడ్డి ఫైర్ ఆఫీసర్ కిష్టయ్య తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది నరేందర్, అబ్దుల్ సలాం, బాలరాజు, సంతోష్, పరశురాములు, ప్రవీణ్, శ్రీకాంత్, సంతోష్, కాశయ్య, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 14: నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టు వద్ద అధికారులు వాహనాలను ఆదివారం తనిఖీ చేశారు. మెదక్ వైపు నుంచి ఎల్లారెడ్డికి, ఎల్లారెడ్డి నుంచి మెదక్ వైపునకు వెళ్తున్న వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో ఎల్లారెడ్డి తహసీల్దార్ మహేంద్ర కుమార్, సీఐ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బీబీ పాటిల్‌కు సెలవు ఇవ్వండి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 14: పదేండ్లుగా ఎంపీగా ఎలాంటి అభివృద్ధి చేయని బీబీ పాటిల్‌కు ఇక సెలవు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని బంజర గ్రామంలో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పాటిల్‌కు ఈసారి ఓటమి తప్పదన్నారు. సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భక్తి మార్గాన్ని ఎంచుకోవాలి

మాధవానంద సరస్వతీ స్వామీజీ

కూచిపూడి నృత్యం చేసిన చిన్నారిని సన్మానిస్తున్న స్వామీజీ

పిట్లం, ఏప్రిల్ 14: సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని ఎంచుకొని సన్మార్గంలో పయనించాలని తోగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామీజీ అన్నారు. మండలకేంద్రంలోని గడిహనుమాన్ ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ చాలీసాపై పద్మ అశోక్ మనుమరాలు అనన్య చేసిన కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నది. స్వామీజీ చిన్నారికి శాలువా కప్పి సత్కరించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు పద్మ అశోక్, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలుగొద్దు

తహసీల్దార్ మహేంద్రకుమార్

ధాన్యం తూకాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మహేంద్రకుమార్

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 14: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డి తహసీల్దార్ మహేంద్రకుమార్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేయాలని సూచించారు. ఆయనవెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రైతులు ఉన్నారు.